## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**శ్రీరంగాపూర్,నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని పీహెచ్‌సిని గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రవిశంకర్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీసీ కెమరాలు, రిజిస్టర్లు, డ్రగ్ స్టోర్ తనిఖీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎప్పటికప్పుడు క్లీన్‌గా ఉండా లని ఆదేశించారు. అలాగే ప్రసవాల సంఖ్య కూడా పెంచా లని వైద్య సిబ్బందికి సూచించారు. తెరాస సీనియర్ నాయకులు ఆర్.పృధ్వీరాజ్, టీచర్ కురుమ య్యతో డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఇంటర్నెట్ కనెక్షన్, ఇన్వెటర్ లు కావాలని, దానికి వారి సహాయ సహకారాలు అందించాలని వారికి తెలియజేశారు. వైద్య అధికారులు డా.సృజన, డా.శ్రీహరి నాథ్ రెడ్డి, డా.ఇస్మాయిల్, డీడీఎం వెంకటకృష్ణా రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ వార్త

తెలుగు జాతీయ దినపత్రిక



## రైతు పండించిన ప్రతి గింజను కొంటాం : జగదీశ్వర్‌రెడ్డి

**పెద్దమందడి,నవంబర్ 10 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలో జేసీ వేణుగోపాల్ తో కలిసి ఆయన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. రైతులు ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ ఉచిత విద్యుత్, వ్యవసాయ సబ్సిడీ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. దళారులను నిమ్మ రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఎ-గ్రేడ్ వరికి క్వింటాకు మద్దతు ధర రూ. 2060, బి-గ్రేడ్ కు రూ.2040 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల దగ్గర అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు రాజప్రకాష్ రెడ్డి, పీఏసీఎస్‌మాజీ చైర్మెన్ సత్యారెడ్డి, సీఈఓ లు జగదీశ్వర్ రెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# ఎర్రవల్లి మండలం ఏర్పాటుకు కృషి చేస్తా

### ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మంద జగన్నాథం



ఎర్రవల్లి చౌరస్తాలో యువత రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మందా జగన్నాదం

**ఇటిక్యాల,నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా జాతీయ రహదారికి అటువైపు ఇటువైపు దినదినం అభివృద్ది చెందుతూ ఉన్న ఎర్రవల్లి గ్రామ పంచాయితీని కొత్త మండలం ఏర్పాటు చేయాలని 14 గ్రామా ల సర్పంచుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మంద జగన్నాథం, అలంపూర్ టీఆర్ఎస్ పార్టీ మాజీ ఇన్చార్జ్ మందా శ్రీనాథ్, జడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, ఎంపీపీ స్నేహశ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 70మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మంద జగన్నాథం మాట్లాడుతూ ఎర్రవల్లి చౌరస్తా కొత్త మండల ఏర్పాటుకు అన్ని అవకాశాలు ఉన్నా యని ఇక్కడ మండలానికి కావాల్సిన అన్ని సదుపా యాలు కూడా సిద్దంగా ఉన్నాయని ప్రభుత్వం దృష్టికీ తీసుకుపోయి త్వర లోనే కొత్త మండలం ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీ ఆర్, మంత్రి కేటీఆర్, మంత్రుల సహకారంతో ఎర్రవల్లి చౌరస్తా మండల ఏర్పాటు కోసం తన వం తు కృషి చేస్తామని మాజీ ఎంపీ మందా జగన్నాథం భరోసా ఇచ్చారు. షేక్‌పల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, రాగన్న, సరస్వతీ, స్కూల్ గోవర్ధన్ రెడ్డి, అంజి పాల్గొన్నారు.



నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## భవిష్యత్తు తరాలకు మెరుగైన విద్య

### ఎంపీ రాములు, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త:** భావి తరాలకు మెరుగైన విద్యను అందించి చిన్నారుల బంగా రు భవిష్యత్తుకు దారులు వేయడమే ఏకైక లక్ష్యమని ఎంపి పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు నూతన భవన నిర్మాణం కోసం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి ఎమ్మెల్సీ అభివృద్ధి నిధుల నుంచి రూ.20లక్షల నిధులతో చేపట్టనున్న నిర్మాణా భూమి పూజ కార్యక్రమానికి ఎంపి పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, అదనపు కలెక్టర్ మనుచౌదరిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించి పేదరికం చదువుకు అడ్డం కాదని, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను ఆస్వాదీంచి వారి జీవితాలు వెలుగొందే విధంగా ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకొస్తుం దని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్య మైన విద్య, నాణ్యమైన భోజనం, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందించి విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా మౌళిక వసతులను కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందన్నారు. శిథిలావస్థలో చేరుకున్న భవనాలను సైతం కూల్చివేసి వాటి స్థానంలో కొత్త భవనాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నూతన ఒరవడితో విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సి పల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ద న్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కిష్టారెడ్డి, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# సంపద పెంచాలి.. ప్రజలకు పంచాలి

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ రంగాల్లో ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి ఆ సంపదను పేద ప్రజలకు పంచాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77మంది సీఎం సహాయ నిధి లబ్దిదారులకు రూ.21.09 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేసి వారితో సహపంక్తి భోజనాన్ని చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న పెన్షన్ లు రూ.2016 లకు పెంచడం జరిగిం దని, రూ.500పెన్షన్ ను రూ.3016 కు పెంచామని మంత్రి పేర్కొన్నారు. ఆపత్కాలంలో అభాగ్యులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి పథకం ద్వారా ఎంతో మందికి మెరుగైన కార్పోరేట్ వైద్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా రూ.1లక్ష116 ల సహాయం అందజేస్తున్నామని రైతు బంధు ద్వారా ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.10వేల సహాయం అందజేయడంతో పాటు రైతు ఏకారణం చేతనైనా మరణించినట్లయితే రైతు భీమా కింద రూ.5లక్షల పరిహారం చెల్లిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ కిట్టు పథకం నుండి ఆడ బిడ్డ పుడితే రూ.13వేలు, మగబిడ్డకు రూ.12వేల పౌష్టికాహారం కోసం అందజేయడం జరుగుతుందని అన్నారు. సాగునీటి రాకతో తెలంగాణ పల్లెలు సస్యశ్యామలం అవుతున్నాయని 60 ఏళ్లలో సాధ్యం కానివి 8ఏళ్లలో కేసీఆర్ చేసి చూపించారని మంత్రితెలిపారు. అనంతరం మునుగోడు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించడం పై హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్ఎస్ నాయకులు మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

## మహిళా కుటుంబాలకు అండగా కళ్యాణలక్ష్మీ పథకం

**ఇటిక్యాల,నవంబర్ 10 ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం అమలు అవుతున్నదని ప్రదాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో గుజరాత్‌లో కూడా ఇలాంటి పథ కాలు లేవని, ఈపథకం మహిళా కుటుంబాలకు అండగా ఉంటూ ఆదుకుంటుందని అంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 33మంది మహిళా లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, చెక్కులు మంజూరు కాగా వాటిని తహసిల్దార్ సుబ్రమణ్యం అధ్యక్షతన ఎమ్మెల్యే అబ్రహం చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు ప్రవాంత్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ లు శోభరా ణి, అనిత, సర్పంచులు జయచంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుంకన్న, మల్లన్న, వీరన్న, ఎంపీటీసీలు లతా చంద్రాగౌడ్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు యుగంధర్ రెడ్డి, సూరి, నీలి శ్రీనివాసులు, వెంకటన్న, దానం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన సాతర్ల గ్రామస్థులు

**ఇటిక్యాల,నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాతర్ల గ్రామ సమీపంలో ఉన్న కాజువే బ్రిడ్జి స్థానంలో కొత్తగా రూ.2కోట్ల30లక్షల కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సాతర్ల గ్రామస్థులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీకి హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహంను గ్రామ సర్పంచ్ జయచంద్ర రెడ్డి ఆద్వర్యం లో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో సన్మానించారు. సర్పం చులు జయచంద్రా రెడ్డి, గోవర్దన్ రెడ్డి, వావిలాల ఎంపీటీసీ లతాచంద్ర గౌడ్, వీరారెడ్డి, మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, కోదండపురం సర్పంచ్ సుంకన్న, సాసనుల్ సర్పంచ్ మల్లన్న, కొండేర్ వీరన్న, పెదద్దదిన్నె సర్పంచ్ గోవర్దన్ రెడ్డి,వావిలాల చంద్రగౌడ్, గార్లపాడు ఎంపీటీసీ మల్లేష్, ఎర్రవల్లి ఎంపీటీసీ శ్రీను, ఇటిక్యాల ఎంపీటీసీ యుగంధర్ రెడ్డి, బీచుపల్లి, సుధాకర్ రెడ్డి, చాగాపురం వెంకటన్న, వీరాపురం ఈదన్న, ఇటిక్యాల ఎర్రన్న, కృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మత్స్యకార సభ్యులు

## మత్స్య కార్మిక సంఘం సమావేశం

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 10 ప్రభాతవార్త:** మాగనూరు మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ నరసిం హా స్వామి దేవాలయంలో మత్స్యకార్మిక సహకార సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు పి.ఆంజనేయులు మాట్లాడుతూ మాగనూరు గ్రామ పెద్ద చెరువులో నవంబర్ నెల గడుస్తున్న ఇప్పటికీ చేప పిల్లల పంపిణీ చేయకపోవడం మత్స్య కారులకు తీవ్ర నష్టం జరుగుతుంది వెంటనే నాణ్యమైన 3 అంగుళాల చేప పిల్లల ఇవ్వాలని లేదా అదే అమౌంట్ అకౌంట్‌లో నగదు జమ చేయాలని మాట్లాడడం జరిగింది. ఆగష్టు 2022-23 సంవ త్సరంలో రూ.113కోట్లు బడ్జెట్‌లో ఇస్తున్న చేప రొయ్య పిల్లలు సీజన్ ప్రకారం జూన్, జూలై నెలలో చెరువులు కుంటల్లో చేప పిల్లలు పోయాలి నవంబర్ నెల గడుస్తున్న ఇప్పటికీ ఎక్కడ సరిగ్గా ఇవ్వక పోవడం బాధాకరం మత్స్యకారులు ప్రభుత్వం చేప పిల్లలు ఇస్తుంది కదా అని ప్రైవేటుగా తెచ్చుకొని వేసుకోకుండా అలాగే ఉన్నారు. ఉపాధి ప్రభుత్వం ఇచ్చేది లేదంటే జూన్, జూలైలో చేప పిల్లలు వేసుకునేవారు ఇప్పుడు నవంబర్ నెల గడుస్తున్న ఇప్పటికీ చేప పిల్లలు పంపిణీ చేయకపోవడం వల్ల మత్స్యకారులు చాలా నష్టపోయారు. గతంలో వేసిన చేప పిల్లలు ఇప్పటికీ 100,200 గ్రామాల కంటే ఎక్కువ సైజు పెరగలేదు వెంటనే నాణ్యమైన మూడు అంగుళాల చేప పిల్లలు ఇవ్వాలని లేదా అదే అమౌంట్ బ్యాంకు అకౌంట్లో నగదు జమ చేయాలి ఇచ్చే కొలతలు కూడా అన్యాయం జరగ కుండా పారదర్శకంగా పంపిణీ చేయాలి. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు డి.ఆనంద్, కార్యదర్శి జి. నరేష్, కోశాధికారి పి.వెంకటయ్య, డైరెక్టర్లు నరేష్, బులిమిని దేవప్ప, వాకిటి వెంకటయ్య, దండు సత్యనారాయణ, దండు ఆంజనేయులు, పుంజనూర్ మహదేవ్, రాజు, కృష్ణయ్య, యు.ఆనంద్, జి.గోవింద్, గజ్జి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు భరోసానిస్తున్న ప్రభుత్వం

### జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి.



చెరువులో చేప పిల్లల వదులుతున్న ప్రజాప్రతినిధులు

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 10 ప్రభాతవార్త:** మత్స్యకారులకు భరోసానిస్తూ ప్రభుత్వం వారి ఆర్థిక అభివృద్ధికి ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి సూచించారు. గురువారం వనపర్తి పట్టణంలోని నల్ల చెరువులో 100% సబ్సిడీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ లక్ష్మయ్యతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందా లని ఆయన సూచించారు. మిషన్ కాకతీయ ద్వారా జిల్లాలోని చెరువులను పునరుద్దరించి నీటి వనరుల కల్పించారని, తద్వారా మత్స్యకారులకు చేపల పెంపకం అభివృద్ధి చెంది, ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మెన్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం 100%సబ్సిడీతో 1లక్ష20వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, పుట్టబాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మత్స్యకరుల సంఘం, కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ, మత్స్య సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు వెంకటేష్ ఎంపిక

**కల్వకుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త:**

టీఎన్జీఓ యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ బావండ్ల వెంకటేష్ జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఉ ద్యోగుల క్యారమ్స్ పోటీలకు ఎంపికయ్యారు. గత ఆగస్టులో హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి కల్వకుర్తి కి చెందిన కంటి వైద్య సహాయకులు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ నెల 16వ తేదీ నుం చి 20వ తేదీ వరకు త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తలలో నిర్వహించే జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి మొట్టమొదటి సారిగా బావండ్ల వెంకటేష్ పాల్గొంటున్నట్లు తెలిపారు. లయన్ బావండ్ల వెంకటేష్ జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల లయన్స్‌క్లబ్ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## మన్యంకొండలో కళ్యాణమండపం చెత్తు పనులు ప్రారంభం



కళ్యాణమండపం చెత్తు వనులను ప్రారంభిస్తున్న చైర్మెన్, ఈఓ,పాలకమండలి సభ్యులు

**దేవరకద్ర,నవంబరు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద కళ్యాణమండపం చెత్తు పనులను బుధవా రం ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా కళ్యాణమండపం పనులు ముమ్మ రంగా జరుగుతున్నాయి. దిగువ కొండ వద్ద నున్న శ్రీ అలివేలు మంగతా యారు దేవస్థానం సమీపంలో దాదాపు రూ.2 కోట్లతో ఈ కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగాను దావాదాయఖాఖ ఇంజనీ ర్లు, దేవస్థానం పాలకమండలి సభ్యుల అధ్వర్యంలో కళ్యాణమండపం చెత్తు పనులను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థా నం చైర్మెన్ అళహరి మధుసూ ధన్‌కు మార్,ఈఓ పురేందర్‌కుమార్,డీఈ శర్మ,పాలకమండలి సభ్యులు శ్రీనివాసులు, కురుమయ్య, కిన్నెరశేఖర్, వెంక టయ్య, మారుతిగౌడ్, నిరంజన్‌చారి,ప్రమోద్‌కుమార్, పురుషోత్తం, కాంట్రాక్టర్ అప్పారావు,సర్పంచ్‌లు చంద్రకళవెంకటస్వామి,రమ్యదేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిగుబడి లేని పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు, అధికారులు

**వంగూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** అధిక సాంద్రత పద్ధతిలో పత్తి రాశి 665 పంట విత్తనాలను సాగు చేసిన రైతన్నలు దిగుబడి రాక నష్టపో యామని జిల్లా ఉన్నతాధికారులకు ధరఖాస్తు చేయడంతో గురువారం వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు సాగుచేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సాంద్రాత పద్ధ తిలో సాగు చేసిన పత్తి పంటను పరిశీలించి రైతన్నలు నష్టపోయిన విషయం పై జిల్లా ఉన్నతాధికారులకు నివేధికను అందిస్తామని వారు తెలిపారు. రాశి 665 రకం విత్తనాలను సాగు చేయడంతో ఒక్క కాయ కూడా కాయకపో వడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి ఆవేదన చెందుతూ ఆదుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో పంటలను పరిశీలించి రైతులకు న్యాయం చేసే విధంగా చూస్తామని వారు తెలిపారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, రామకృష్ణ, మాధురి, వ్యవసాయాధికారులు ఏడీఏ చంద్రశేఖర్, ఏఓ తనూజరాజ్, ఏఈఓలు సంతోష్, లలిత పాల్గొన్నారు.



మహిళా సంఘం సభ్యులతో చిర్చస్తున్న ఏపీడీఓ రేణుకదేవి

## మహిళలు తమ కళలను నిజం చేసుకోవడానికి ఐక్యం కావాలి: ఏపీడీ

**అమరచింత,నవంబర్ 10 ప్రభాతవార్త:** స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు తమ కళలను నిజం చేసుకోవడానికి కుటుంబ సమేతంగా ఐక్యంగా ఆలోచన చెయాలని డీఆర్‌డీఏ జిల్లా అడిషనల్ డీఆర్డీఓ రేణుక పిలు పునిచ్చారు. బుధవారం, గురువారం అమరచింత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆదర్శ మహిళా సంఘాలుగా తీర్చిదిద్దుకోవాలో మండల మహిళలకు బుధవారం, గురువారాలలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు వచ్చే 5సంవత్సరాలలో తమ కళలను కుటుంబసభ్యులతో కలిసి నిజం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్దం చేశారని వాటిని అమలు చేసుకోవాలంటే మహిళలు పట్టుదలతో విజ యం సాధించాలని ఆమె అన్నారు. శిక్షణ తీసుకున్న మహిళలు గ్రామాలలో ప్రత్యేక గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. మహి ళా స్వయం సహాయక సంఘాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి శిక్షణలు ఇవ్వాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండేదుకు ప్రతి ఇంటి ఆవరణలో కిచెన్ గార్డె న్‌లు ఏర్పాటు చేయాలన్నారు. వ్యాపారపరంగా అభివృద్ధి దశగా పయనిం చాలన్నారు. ఈ శిక్షణలో డీపీఎం ఐబీ, భాషా నాయక్, డీపీఎం ప్రభాకర్, ఏపీఎం రాంబాబు, సీబీఓ ఆడిటర్ చంద్రశేఖర్ రావు, ఏపీఎం లు వెంకట స్వామి, ఎంఎంఎస్ అధ్యక్షుడు వెంకటమ్మ, రాశి, సీసీలు, తిరుపతమ్మ, బీసన్న, అన్ని వీఓ ల వివోఏలు పావని, రంగన్న, లక్ష్మన్న, మహిళా సమాఖ్య సిబ్బంది, 14 గ్రామా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,నవంబరు 10 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని పంజగుట్టలోనున్న నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరకద్రకు చెందిన భాదితుడికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధినుండి వచ్చిన ఎల్‌ఓసిని గురువారం అందజేశారు. దేవరకద్రకు చెందిన రాములుకు చికిత్స నిమిత్తం రూ.1.50లక్షల ముఖ్యమంత్రి సహాయనిధినుండి ఎల్‌ఓసి వచ్చింది. అట్టి ఎల్‌ఓసిని ఎమ్మెల్యే ఆల భాదితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నాయకులు పాల్గొన్నారు.



బాధితుడి కుటుంబసభ్యులకు ఎస్‌ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల



సీసీ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## సీసీ డ్రైన్ నిర్మాణ పనుల పరిశీలన

**కల్వకుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని 8వ వార్డు సుభాష్‌నగర్‌లో చేపడుతున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులను గురు వారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు నీటి కాల్వలు లేనందున మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తు ఉండటంతో అక్కడి ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్య నాగర్‌కర్నూల్ రోడ్డు నుంచి గచ్చుబావి వరకు సుమారు రూ.38లక్షలతో రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రైన్ నిర్మాణం చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, బావండ్ల మధు, ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ప్రమాద చిన్నారికి ఐక్యత ఫౌండేషన్ అండ

**వెల్దండ, నవంబర్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడి తలకు తీవ్రమైన గాయంతో బాధం దుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విష యం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.5వేలను సమకూర్చారు. గురువారం ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, రమేష్‌నాయక్, కొండల్, జగన్‌లు రమే ష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త:**

కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన బుడమ జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేం దర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు జంగయ్య కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీను, ఇబ్రహీం, వెంకటేష్, ఏజాస్, విష్ణు, పర్వతాలు, బందిగయ్య, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, షఫీబాబా, శేఖర్, శివకృష్ణ తదితరులు ఉన్నారు.



మాచాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాబు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ గాజుల బాబు

**చిన్నకోడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర అందించడానికి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గాజుల బాబు అన్నారు. మండల పరిధిలోని మాచాపూర్‌లో గురువారం గాజుల బాబు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే సమయంలో అరబెట్టి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి జమున ఎల్లయ్య, ఉపసర్పంచ్ పున్నం సురేష్, టిఆర్ఎస్ నాయకులు ఏలేటీ రాజారెడ్డి, గుర్రాల రాజారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఎఈఓ జమీల్, వెలుగు సీసీలు, సీఎలు లింగవ్వ, జ్యోతి, పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అశయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, నవంబర్ 10(ప్రభాతవార్త):** ధాన్యానికి గిట్టుబాటుధర కల్పించి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి రాంచంద్రం తెలిపారు. మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని గురువారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటుధరకే రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏ-గ్రేడ్‌కు రూ.2060, బి-గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి నరేందర్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు గీత ఆంజనేయులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఐకెపి సిసి కవిత, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, గ్రామస్తులు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నాచారంలో కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**వర్గల్, నవంబర్ 10 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం వర్గల్ మండలంలోని నాచారంలో వడ్ల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతుధర ఇచ్చి ఆదుకుంటున్నారని అన్నారు. రైతులు కొనుగోలుకేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని, దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, నాచారం ఆలయ కమిటీ డైరెక్టర్ పడిగె రాజు, నాగరాజు, నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**



ములుగు చెరువులో చేప పిల్లలు వదులుతున్న డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి

**ములుగు, నవంబర్ 10 (ప్రభాతవార్త):** మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టిందని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ములుగు మండల పరిధిలోని ములుగు చెరువులో 42వేలు, కొక్కొండ చెరువులో 80వేలు, సింగన్నగూడ, శ్రీరాంపూర్ చెరువులలో 90 వేలు, నర్సాపూర్ చెరువులో 54వేలు, తునికిబొల్లారం చెరువులో 1.53 లక్షల చేప పిల్లలు వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కులవృత్తుల వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదిగేలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బీద కుటుంబాలకు చేయూతనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బంగ్ల గణేష్, బాలకృష్ణ, బాలమల్లేష్, ములుగు ఎంపిటిసి హరిబాబు, సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, నగేష్, శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రంలో సామూహిక వ్రతాలు

**వర్గల్, నవంబర్ 10 (ప్రభాతవార్త):** నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తులు పెద్దసంఖ్యలో జరుపుకున్నారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహించుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ చైర్మన్ హరిపంతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరుపుకుంటున్న భక్తులు



గవర్నర్ తమిళిసైకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న తహసీల్దార్



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ తమిళిసై

# గవర్నర్ తమిళిసైకి ఘనస్వాగతం

**ములుగు, నవంబర్ 10 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై గురువారం ములుగు అటవీ పరిశోధనా కేంద్రానికి రావడంతో తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ తమిళిసై పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో గవర్నర్ పర్యటన కొనసాగాల్సి ఉండగా అందుకు భిన్నంగా కేవలం మండల స్థాయి అధికారులు ఆమెకు స్వాగతం పలికి తూతూ మంత్రంగా పర్యటన ముగింపజేశారు. అరగంట పాటు ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో ఆమె సేదతీరి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. గవర్నర్ పర్యటన సందర్భంగా గజ్వేల్ ఏసిపి రమేష్ పర్యవేక్షణలో ములుగు ఎస్ఐ రంగ కృష్ణ నేతృత్వంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. గవర్నర్ పర్యటన ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా ప్రశాంతంగా ముగియడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# ఫీజ్ రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

**హుస్నాబాద్, నవంబరు 10,ప్రభాతవార్త**

పెండంగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్‌షిప్స్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి రాస్తారోఖో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ గియాస్ ఉన్నిసా బేగంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ధనికరాష్ట్రం అంటూ చెప్పుకుంటున్న టిఆర్ఎప్ ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ రెండేళ్లుగా విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. స్కాలర్‌షిప్స్ విడుదల చేయకపోవడంవల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.




రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

## రాజనగరం జాతర వేలం..

**వనపర్తి టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:** వనపర్తి పురపాలక సంఘం పరిధిలోని రాజనగరం రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర 2022( రాజనగరం జాతర) కు సంబంధించి జాతరలో ఏర్పాటు చేసే దుకాణాలు, ఇతరముల నుండి ఫీజు వసూలు చేయుటకు గురువారం వనపర్తి పురపాలక సంఘం కార్యలయంలో చైర్మెన్, వైస్ చైర్మెన్, కమిషనర్ ల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ బహిరంవేలం పాటలో 8మంది పాల్గొనగా వారిలో డి.రాజు తండ్రి డి.మణ్యం లు రూ.1లక్ష41 వేలకు అత్యధిక వేలం పాట పాడి రాజనగరం జాతర ను దక్కించుకున్నారు. గత ఏడాది రూ.40వేల800 లకు వేలం జరగగా ఈ ఏడాది రూ.లక్ష అదనంగా మున్సిపాలిటీకీ ఆదాయం సమకూరిందని కమిషనర్ తెలిపారు. వేలం పాటలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ముదిరాజ్‌ల డిమాండ్స్‌ను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

**బొంరాస్‌పేట్, నవంబర్ 10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్రస్థాయి సమావేశంలో ఆరు ప్రధాన అంశాలను చర్చించి తీర్మానించడం జరిగిందని తాలుక అధ్యక్షులు నర్సిములు,ఉపాధ్యాక్షులు బాబయ్య నాయుడు అన్నారు. తుంకిమెట్ల గ్రామంలో గురువారం మండల అధ్యక్షులు తిరుపతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వా రు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తీర్మానించిన ముదిరాజ్‌ల అభివృద్ది కోసం ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని ప్రభుత్వం వెంటనే అమోదించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.ముదిరాజ్‌ల ప్రధాన ప్రధాన డిమాండ్స్ తెలంగాణ ఫి. షరీష్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు ముదిరాజ్‌లను బిసి'డి' గ్రూప్ నుండి బిసి'ఎ' గ్రూపులోకి మార్చాలి.వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పా టు చేయడం, మత్స్య సంరక్షణ చట్టంను ప్రభుత్వం ఏర్పాటు చెయడం, మత్స్య శాఖకు 3వేల కోట్లు కేటాయించాలి.ప్రతి జిల్లాలో మత్స్యశాఖలు(సొసైటీ) ఫిషరీష్ సొసైటీలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం ముదిరాజ్‌ల డిమాండ్లను అమోదించకుంటే ప్రభుత్వంకు వ్యతిరేకంగా పనిచేయాడానికి ముదిరాజ్‌లు సిద్దంగా ఉన్నారన్నారు.నవంబర్ 21వ తేదిన ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా అవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. వ్యతిరేకంగా ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సిఎచ్ అనంతయ్య, ఉపాధ్యాక్షులు టీ కృష్ణ,కోశాధికారి అంజిలయ్య,సర్పంచ్ హన్మంతు,గ్రా అధ్యక్షులు అనంతయ్య, చందు,శివకుమార్,దస్తయ్య పాల్గొన్నారు.

### నేడు ఉచిత దంతవైద్య చికిత్స శిబిరం

**కొడంగల్, నవంబర్ 10 ప్రభాతవార్త :** శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,కార్యదర్శి దాసప్పయాదవ్, కోశాధికారి వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్‌లు తెలిపారు. వికారాబాద్ శ్రీసాయి డెంటల్ కాలేజి వైద్య బృందం ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత వ ఆసుపత్రిలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకకు చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## దొంగల నుంచి గొర్రెల పెంపకందారులను రక్షించండి

**డీఎస్‌బీసీయు అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్**

**శ్రీరంగాపూర్, నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం రాత్రి 11:30గంటల సమయంలో కర్నూలు జిల్లాకు సంబందించిన దొంగలు కారు, బులెరో వాహనాల ద్వారా ఊరి దగ్గర ఉన్న గొల్ల చిన్నయ్య, అంజి, శేఖర్ గొర్రెల మందపై దాడిచేసి 12 గొర్రెలను దొంగలించగా గొర్రెల కాపరులు చూసి పోలీసులకు ఫోను చేసి సమాచారం చెప్పిన ఫలితం లేకపోవడం వల్ల గొర్రెల యజమాపులు కలిసికట్టుగా రహదారులకు కావలి కాశీ వెంటపడి సుధాకర్ అనే దొంగను పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించడం జరిగింది. మిగతా దొంగలు తెచ్చుకున్న వాహనాల ద్వారా గొర్రెలను తీసుకువెళ్లారు. ఈవిధంగా ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుండి కర్నూలు జిల్లా ప్రాంతం కేంద్రంగా పెద్దఎత్తుగా గొర్రెల దొంగతనాలు జరుగుతున్నాయని దీనిని నివారించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతున్నారని గొర్రెల పెంపకం దార్ల సహకార జిల్లా యూనియన్ అధ్యక్షుడు పి.కురుమూర్తి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు తెలంగాణ ప్రభుత్వం గొర్రెలను అభివృద్ధి చేయాలని పెద్ద ఎత్తున ఎస్ఆర్‌డీపీ ద్వారా గొర్రెల పంపిణీ చేపడుతుంటే మరోవైపు గొర్రెల పెంపకం దారులపై దాడులు, దౌర్జన్యాలు, దొంగతనాలకు గురవుతూ దినదిన గండం నూరేళ్ల ఆయుష్ గా ఈ వృత్తి కొనసాగుతుందని ఇక ముందు ఈ ఆటలు సాగన్వీమని ఆయన గొర్రెల కాపరులకు హామీ ఇచ్చారు. శ్రీరంగాపూర్ పోలీసు అధికారులు వెంటనే స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకొచ్చి మొత్తం దొంగల కూబీ లాగి చట్టరిత్యా తగు చర్యలు తీసుకొని రాబోయే కాలంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ లో ఏ ఒక్క గొల్ల కురువలకు అన్యాయం జరిగిన సహించబోమని ఆయన హెచ్చరించారు. గతంలో గొర్రెల యజమానులను అనేక చిత్రహింసలకు గురిచేసి పెంపకంవారులతోనే గొర్రెలను డీసీఎం లకు ఎక్కించిన సంఘటనలు కూడా ఉన్నాయని వారు గుర్తు చేశారు. కావున గొర్రెల యజమానులకు గొర్రెల భద్రత కల్పించాలని వారు కోరారు. శ్రీరంగాపూర్ గొర్రెల బాదితుల దగ్గరికి పోయి వారిని పరామర్శించి వారికి న్యాయం చేసిన దోశులను శిక్షించేందుకు ప్రయత్నం చేసాకతమని వారు హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా డీఎస్‌బీసీయు డైరెక్టర్ రాజశేఖర్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### 2కె రన్‌ను విజయవంతం చేద్దాం

**షాద్‌నగర్, నవంబర్ 10 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని ఏబీవీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 13న 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి పరిగి రోడ్డులోని ఏబీవీ ఆసుపత్రి వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# అక్రమంగా గుట్కా, గంజాయి రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా

**జిల్లా ఎస్పీ అపూర్వరావు**

**వనపర్తి క్రైం,నవంబర్ 10 ప్రభాతవార్త:** నేరాలను నియంత్రించేందుకు పరిశోధన లోనూ సాంకేతిక పరిజ్ఞానం ఆయుధంగా పోలీసులు ఉపయోగించుకోవాలని వనపర్తి ఎస్పీ కె.అపూర్వరావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు అన్ని పోలీస్ స్టేషన్ ఎస్సైలతో ఎస్పీ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లోఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషిచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాదితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాగాళ్లు వివిధ రకాలుగా కొత్త కొత్త మోసాలకు పాల్పడుతూ అమాయక ప్రజల నగదును సునాయాసంగా దోచుకుంటున్నారని అన్నారు. జిల్లా ప్రజలందరికి సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఎవరైనా సైబర్ నేరం బారిన పడి నగదును కోల్పోయిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కు వెంటనే సమాచారం అందించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్కరు బాద్యతగా వ్యవహరించాలని కోరారు. అక్రమంగా గుట్కా, గంజాయి రవాణ చేసేవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లూ కోర్ట్స్,పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు వారికి తగు సూచనలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణలో చేదనలో సీసీ కెమరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి నేను సైతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి ప్రతేశంలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. 5-ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని ఫైల్లను క్రమపద్దతిలో అమర్చుకోవాలని సూచించారు. ఈ నెల సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఆత్మకూర్ సీఐ రత్నం, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్బీ సిబ్బంది, ఐటీ సెల్ సిబ్బంది ఉన్నారు.



సమీక్ష సమావేశంలో ఎస్పీ అపూర్వరావు, ఎఎస్పీ, డీఎస్పీ, ఎసైలు



సిద్దిపేటలో ఈడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

### మంత్రి గంగుల కమలాకర్‌పై

## ఈడీ దాడులను వెంటనే ఆపాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర పౌరసరఫరాల, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలపై కక్షపూరితంగా చేస్తున్న ఈడీ దాడులను వెంటనే అపాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట మున్నూరు కాపు సంఘం నాయకులు పాల సాయిరాం, అల్లం ఎల్లం, బుస్సా శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం కమలాకర్ నివాసంపై ఈడీ దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో ఈడీ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి ఎదిగి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న గంగుల కమలాకర్ ఉన్నతిని చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడీ దాడులకు పాల్పడుతుందన్నారు. ఈడీ దాడులకు భయపడే ప్రసక్తిలేదన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు కూర బాల్‌రెడ్డి, పాల శేఖర్, మన్మోహన్, పోతుల రమేష్, అంజనేయులు, ఎనుగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలుచేయాలి



అర్డీఓకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని అర్డీఓ కార్యాలయంలో అర్డీఓ అనంతరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగెం మధు, కమిటీ నాయకులు ఎండి. ఇస్మాయిల్, అదిత్య, ఎండి షఫీ, ప్రవీణ్, ఎం.డి. అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

### టీఎఫ్‌టీ లైసెన్సులు ఇతర కులాల వారికి ఇవ్వొద్దు..



ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 ప్రభాతవార్త:** గీతకార్మిక వృత్తి గౌడ కులస్థుల హక్కు అని ఇతర కులస్థులకు టీఎఫ్‌టీ లైసెన్సులు ఇచ్చి గౌడ కులస్థులకు అన్యాయం చేయవద్దని జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎక్సైజ్ సీఐ సుభాష్ కు వినతిపత్రం అందజేశారు. చిక్కెపల్లి గ్రామంలో ఇతర కులస్థులకు టీఎఫ్‌టీ లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకున్నారని వారు పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా గీత కార్మిక వృత్తిని నమ్ముకొని బతుకుదెరువు సాగిస్తున్న గౌడ కులస్థుల పొట్ట కొట్టవద్దని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇతర కులస్థులకు లైసెన్సులు ఇవ్వడానికి ఎక్సైజ్‌శాక సిద్దమైతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కల నరేందర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు రాజేష్ గౌడ్, వినోద్ కుమార్ గౌడ్, శివగౌడ్, శ్రీధర్ గౌడ్, సురేందర్ గౌడ్, రాజు గౌడ్, ఎల్లగౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వనపర్తి టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వాల్మీకి బోయ ఐక్యకార్యచరణ స్టీరింగ్ కిటీ పిలుపు కమిటీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రంలో గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వాల్మీకి లు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు దానిలో భాగంగా ఐక్యబోయ కార్యచరణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చెల్లప్ప కమిషన్ వేసి ఎస్టీలో చేరుస్తానని ఇప్పటికి ఎనిమిదేళ్లు గడుస్తుంది అసెంబ్లీ సాక్షిగా చేస్తానని జీఓ నెంబర్ 6బిల్లు ఆఫైల్ ఎక్కడుందో ఇంతవరకు కేంద్రానికి పంపలేదు. వాల్మీకులను మబ్య పెట్టి వాల్మీకి ఓట్ల కొరకు ఇప్పుడు చేస్తా, అప్పుడు చేస్తా అని చెప్పడం జరుగుతుందని గిరిజన10% రిజర్వేషన్ అసెంబ్లీ ముట్టగానే హైవే రోడ్డు దిగ్బంధం కార్యక్రమాలు చేస్తాం అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ రామ్మూర్తి నాయుడు, వేణుగోపాల్, డి.విష్ణు, వెంకటయ్య, కుమారస్వామి నాయుడు, ఎంకు మూర్తి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్ కార్యలయం ముందు రిలే దీక్ష చేపడుతున్న వాల్మీకి బోయలు

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, నవంబర్ 10 (ప్రభాతవార్త):** మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ రంగా కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన నూనె మహేష్‌యాదవ్(32) మద్యానికి బానిసై అవారాగా తీరుగుతూ పొలం వద్ద కూడా పని చేయకపోయేవాడని, ఇలాగైతే కుటుంబ పోషణ ఎలా అని భార్య కళ్యాణి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో ఎల్బీనగర్‌లో ఆరు నెలలు కౌన్సిలింగ్‌కు పంపించగా నెల రోజుల క్రితమే గ్రామానికి చేరుకున్నాడని, కొద్ది రోజులుగా మళ్ళీ మద్యం తాగడం మొదలుపెట్టగా బుధవారం మద్యం తాగి ఇంటికి రాగా భార్య మందలించడంతో పొలం వద్దకు వెళ్ళి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి నురగలు కక్కుతుండడంతో కుటుంబసభ్యులు వెంటనే సమీపంలోని ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. మృతునికి భార్య కళ్యాణితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహేష్ మరణంపై ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవని తాగుడుకు బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగాకృష్ణ పేర్కొన్నారు.



సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుడుతున్న జడ్పీటిసి స్వప్న

## రూ.3 లక్షల ఎంపిటిసి నిధులతో సిసి రోడ్డు

### -పనులను ప్రారంభించిన జడ్పీటిసి

**న్యాల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామ శివారులోని శ్రీ నవనాథ సిద్దేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో 3లక్షల రూపాయల ఎంపిటిసి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యులు స్వప్న భాస్కర్ మాట్లాడుతూ మండలాభివృద్దే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. సిద్దేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నందున ఆలయ పరిసరాల్లో అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, మల్గి ఎంపిటిసి సభ్యులు శివనందశ్రీపతి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, మారుతియాదవ్, అత్నూర్ మాజీ సర్పంచ్ రాజుపాటిల్, మల్గి టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి, సంగమేశ్, మల్గి పంచాయితీ వార్డు సభ్యులు విఠల్, ఆలయ కమిటి బాధునడయలు ఎన్కతల నర్సింహారెడ్డి, భద్రయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీపిఎఫ్ మొత్తాలపై వడ్డీనష్టం నివారించాలి



డిప్యూటీ సీఈఓ స్వప్నకు వినతిపత్రం అందజేస్తున్న టిపిటిఎఫ్ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఉద్యోగ ఉపాధ్యాయులు జీపిఎఫ్ నుండి తీసుకుంటున్న రుణాలను మంజూరుచేసి వెంటనే ఖాతాలకు జమచేయాలని టిపిటిఎఫ్ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం డిప్యూటీ సీఈఓ స్వప్నకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ జీపిఎఫ్ ఖాతాల నుండి తాము తీసుకుంటున్న రుణాలను తమఖాతనుంచి మినహా నుంచి వెంటనే ఖాతాలో జమచేయకుండా నెలలతరబడి జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మార్చినెలనుంచి కొందరు ఉద్యోగ ఉపాధ్యాయులకు గత మార్చ్‌నెలలో జీపిఎఫ్ ఖాతాలనుంచి మినహాయించారని కానీ నేటివరకు వ్యక్తిగత ఖాతాలకు ప్రభుత్వం జమచేయలేదని అన్నారు. దినివల్ల ఒక్కొక్కరు 6 నెలల వడ్డీని నష్టపోతున్నారని అన్నారు. వడ్డీనష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్, హత్నూర శాఖ అధ్యక్షులు రవీందర్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, నవంబర్ 10, ప్రభాతవార్త:** గుమ్మడిదల గ్రామంలోని మషీరెడ్డిగారి లక్ష్మివెంకటేష్ కుమారుడైన నవీన్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, ఆతినారం రాము, టిఆర్ఎస్ నాయకురాలు నాగమణి, దత్తాత్రేయ, చంద్రారెడ్డి, సంగం మల్లేషా, ఇమ్రాన్, కూరగాయల నర్సింలు, నవీన్, దామోదర్ చారి, ఆంజనేయులు చారి, మల్లేష్ చారి, సత్యనారాయణ, రవికుమార్, బండాల రాజు, కోటేశ్వర్ చారి, రామ్ చందర్, కొత్త కృష్ణ, మేకల యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, చందు చారి, మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో బిజెపి రైతు ర్యాలీ



రైతు ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఈ నెల 12న రామగుండంలో ఎపరువుల కర్మాగారం ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని మోడీ కి స్వాగతం పలికుతూ గురువారం సంగారెడ్డిలో బిజెపి నియోజకవర్గ కన్వినర్ నర్సా రెడ్డి ఆధ్వర్యంలో రైతుర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు కొండాపురం జగన్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, అరుణ, జిల్లా నాయకులు, రవీందర్‌రెడ్డి, పోచారం రాములు, కె వాసు, మందుల నాగురాజు, మురళిధర్‌రెడ్డి, పవన్ ముదిరాజ్, ఆశ్వంత్, మాణిక్ రావు, మండల అధ్యక్షులు ప్రసాది రవిశంకర్, నల్లనర్సింహారెడ్డి, పాపయ్య, శ్రీనివాస్, అంబదాస్ పాల్గొన్నారు.

## తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే

**సంగారెడ్డి, నవంబర్ 10, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్ వార్డుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 60 లక్షల లీటర్ల సామర్థ్యంతో నూతన రిజర్వాయర్ నిర్మిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ రిజర్వాయర్ ద్వారా తెల్లాపూర్ తోపాటు ఉస్మానర్ పరిధిలోని అన్ని కాలనీలకు ప్రతిరోజు మంచినీటిని అందించడం జరుగుతుందన్నారు. శరవేగంగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోని వస్తామని ఎమ్మెల్యే తెలిపారు. 40 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుమారు 22 కిలోమీటర్లపల మేర పైపులైను ఏర్పాటు చేసిన్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ ఆధ్వర్యంలో రిజర్వాయర్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ లలితసోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ చిట్టి, ఉమేశ్వర్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, డీజీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## ఆత్మగౌరవ భవనాలు అభివృద్ధికి వేదికలు

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కుల సంఘాల ఆత్మగౌరవాన్ని పెంచేలా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి వేదికలుగా నిలుస్తాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ముదిరాజ్, కురుమ, కుమ్మరి, వెలిమెలలో 50 లక్షల రూపాయలతో బుడగ జంగాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక అభ్యున్నతికి ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న కుల సంఘాల భవనాలు ఆత్మ గౌరవానికి వేదికలుగా నిలవాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములు గౌడ్, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు సుచరితకొమురయ్య, రవీందర్‌రెడ్డి, శంషబాద్ రాజు, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అద్యక్షులు దేవేందర్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్లాపూర్‌లో అగ్నిప్రమాదం-పూరిళ్లు దగ్ధం



ప్రమాద స్థలంలో విచారణ చేస్తున్న ఆర్ఐ గంగాధర్

**హత్నూర, నవంబర్ 10, ప్రభాతవార్త:** హత్నూర మండలం సికిల్లాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కాలిపోయి రెండు లక్షల ఆస్తినష్టం జరిగిందని స్థానిక ఎంపిటీసీ కౌడిపల్లి వెంకటయ్య తెలిపారు. సికిల్లాపూర్ గ్రామానికి చెందిన మంగలి మల్లేశం ఇంట్లో ఉన్న వంటగ్యాస్ పేలి అగ్నిప్రమాదం జరిగిందని, ఈ అగ్నిప్రమాదం వల్ల ఇళ్లు పూర్తిగా కాలిపోయి ఇంట్లో ఉన్న వంట సామాగ్రి, బట్టలు, బియ్యం, టివి, ఇతర వస్తువులు కాలిపోయాయని అన్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అన్నారు. బాధితునికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న హత్నూర ఆర్ఐ గురువారం ఘటన స్థలానికి చేరుకొని ఆస్తినష్టాన్ని అంచన వేశారు. ఆర్ఐ గంగాధర్ తోపాటు సర్పంచ్ మాణిక్‌రెడ్డి, ఉపసర్పంచ్ కౌడిపల్లి యాదగిరి, గ్రామస్తులు ఉన్నారు.

## దివ్యాంగుల రవాణాకు బస్సుసౌకర్యం ఏర్పాటు

**హత్నూర, నవంబర్ 10, ప్రభాతవార్త:** సంగారెడ్డిలో గురువారం నిర్వహించిన సదరం క్యాంపుకు హత్నూర మండలం నుంచి హాజరయ్యే దివ్యాంగుల కొరకు సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రవాణా కొరకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి దౌల్తాబాద్ నుంచి వెళ్లే బస్సును దౌల్తాబాద్‌లో ఎంపీపీ నర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు శివశంకర్ రావు మాట్లాడుతూ బస్సులో 18 మంది దివ్యాంగులతో పాటు వారి తల్లిదండ్రులు, సహాయకులు మొత్తం 40 మంది సంగారెడ్డి వెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, రాంచంద్రారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య గ్రామీణ జీవనోపాధుల మిషన్ సమావేశం

**గుమ్మడిదల, నవంబర్ 10, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల మహిళా సమాఖ్య గ్రామీణా జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా అమలు చేస్తున్న మోడల్ మండల సమాఖ్యలో భాగంగా రెండోవ ఫేస్ సమావేశము నిర్వహించి మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో, స్వయంసహాయక సంఘాలలో భాగంగా రెండోవ ఫేస్ సమావేశం నిర్వహించి మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో, స్వయంసహాయక సంఘాలలో రాబోవు 5 సంవత్సరాలలో సంఘాల సభ్యులు, గ్రామ సంఘాలలో చేపట్టబోయే అభివృద్ధి విషయాలు అయినా (6) కీలక అంశాలపైన గ్రామా సంఘాల వారీగా ప్రాధాన్యనాతలను చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సూర్యరావు హాజరయ్యి మాట్లాడుతూ చేసుకున్న ప్రణాళికలను పరిశీలించి ప్రతి గ్రామా సంఘము సామాజిక, ఆరోగ్య, ఆదాయాల పెంపుదల విషయాలను ప్రాధాన్యత క్రమములో పరిగణలోకి తీసుకోని 5 సంవత్సరాలలో ప్రగతి దిశగా చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. డీపీఎంలు వివో వారీగా తయారు చేసిన ప్రఖాళికలను అంశాల వారీగా క్రోడీకరించాలని తెలియజేయడం జరిగింది. అనంతరం అదనపు డిఆర్డిఓ కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యము కొనుగోలు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమలో డీపీఎంఎస్ జయశ్రీ రాజ్, రవీందర్, కొమురయ్య, సత్యనారాయణ, సిబిఓ ఆడిటర్ బాల్రాజు, దాసుబాబు, శివకుమార్, ఏపీఎం, సీసీలు, గ్రామ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని ఉపాధ్యాయుడు మృతి

**సంగారెడ్డి, నవంబరు 10, ప్రభాతవార్త:** రైలు పట్టాలు దాటుతున్న తరుణంలో రైలు ఢీకొన్న సంఘటనలో ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జహీరాబాద్ పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. వికారాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం... జహీరాబాద్ పట్టణంలోని గడి ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు రవీందర్ అల్లీపూర్ గ్రామ శివారులో రైలు పట్టాలు దాటుదుండగా అకస్మాత్తుగా రైలు రావడంతో రైలు ఢీకొని రవీందర్ అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. మృతి చెందిన ఉపాధ్యాయులు రవీందర్ న్యాల్‌కల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. రెండేళ్ల క్రితం రవీందర్ తండ్రి మృతి చెందడంతో అప్పటి నుంచి రవీందర్ తీవ్రంగా మానిసక క్షభను అనుభవిస్తున్నట్లు తెలుస్తోంది. జహీరాబాద్‌లో గురువారం రవీందర్‌కు ఉపాధ్యాయులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## మహిళల సాధికారతపై అవగాహన కల్పించాలి

### -న్యాయమూర్తి హనుమంతరావు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 10, ప్రభాతవార్త:** గ్రామాల్లోని మహిళలకు, బాలికలకు చట్టాలపై అంగన్‌వాడి టీచర్లు అవగాహన కల్పించాలని న్యాయమూర్తి జె హనుమంతరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళ వికాస కేంద్రంలో అంగన్‌వాడి టీచర్లతో న్యాయ సేవాధికారసంస్థ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామాల్లో అంగన్‌వాడి టీచర్లు ప్రజలకు దగ్గరగా ఉంటారని, అందుకు బాల్య వివాహాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడిల్లో చిన్నారుకలు పోషక ఆహారం అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి పద్మావతి, మహిళవికాస కేంద్రం మేనేజర్ శ్రీమతి సుగుణ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## వసతి గృహంలో విద్యార్థినులకు అవగాహన

**సంగారెడ్డి టౌన్, నవంబరు 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం విద్యార్థినులకు షీ-టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ-టీం ఇంచార్జి, సంగారెడ్డి టౌన్ ఎస్ఐ కోటేశ్వర్‌రావు విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. విద్యార్థినులు తమ ఫోన్‌లలో అనవసరమైన లింక్‌లపై క్లిక్ చేయరాదని సూచించారు. అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని, సైబర్ క్రైమ్ సహాయం కోసం 1930ను డయల్ చేయాలన్నారు. వాట్సప్, ట్విట్టర్, ఫేస్ బుక్, హ్యాకింగ్‌ల గురించి గుర్తు తెలియని వారితో చర్చించకూడదన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రమేష్, సంతోషి, విద్యార్థినులు పాల్గొన్నారు.



ప్రభుకుమార్‌కు సన్మానిస్తున్న దృశ్యం

## క్రీడాకారులకు సంపూర్ణ సహకారం

### -మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 10, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని యువ క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహాకారం అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. వాకో ఇండియా రెండవ జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి స్పాన్సర్షిప్ అందించిన ప్రభుకుమార్ ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్బంగా ప్రభుకుమార్‌కు శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులోను స్పాన్సర్షిప్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజలు

**సంగారెడ్డి, నవంబర్ 10, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని వాణినగర్‌లో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కల్పన ఉపేందర్‌రెడ్డి, నవనీత జగదీష్, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణకు తరలివచ్చిన భక్తులు



అయ్యప్ప ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్వాములు

**సదాశివపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** కార్తీక మాసం ప్రారంభమైనప్పటి నుండి పట్టణంలోని అయ్యప్ప మందిరానికి సంగారెడ్డి జిల్లాతో పాటు వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప మాలదారణకు అయ్యప్ప భక్తులు సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప మందిరానికి తరలివస్తున్నారు. గురువారం రోజు దాదాపు 100మంది వరకు అయ్యప్ప మాల వేసుకున్నారు. అయ్యప్ప మాలదారణకు వచ్చిన హక్తులతో అయ్యప్ప మందిరం కిటకిటలాడుతూ కనిపించింది. తెల్లవారుఝామున 5గంటల నుండి 5.30గంటల వరకు మందిరంలో భక్తిశ్రద్దలతో గణపతి హోమం నిర్వహించిన తరువాత ఉదయం 5.30 తరువాత ఆలయంలో గుకుస్వాములు సుధాకర్‌గౌడ్, గోనే శంకర్, కృష్ణమనాయుడు, చింత గోపాల్, గురుస్వాముల అధ్వర్యంలో భక్తులకు అయ్యప్ప శరణుగోషల మద్య అయ్య ప్ప మాలలు ధరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సోమశేఖర్, నరేష్, వెంకటేశంగౌడ్, శ్రీకాంత్, ప్రేమ్, రాజేష్, శంకర్, సుదర్శన్‌రెడ్డి, రాము, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రైతు కోఆర్డినేటర్‌ని సన్మానించిన నాగేష్



కోఆర్డినేటర్ అమరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నూతన రైతు బంధు కో ఆర్డినేటర్ పట్లోళ్ళ అమరేందర్‌రెడ్డిని సంగారెడ్డి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా స్వగ్రామం ఆత్మకూర్‌కు చెందిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అమరేందర్‌రెడ్డికి ఈ పదవి దక్కడం ఎంతో అభినందనీయమన్నారు. తమ గ్రామంలో పెద్ద రైతు కూడా అవడం వల్ల మండలంలో రైతులకు ఎంతో లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టికెఎస్ నాయకులు కొరమని కృష్ణ ముదిరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ మోతిసింగ్, జిల్లా బిసి సంఘం నాయకులు శ్రీశైలంయాదవ్, మండల ఎస్టీ సెల్ నాయకులు దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి మద్దతుగా బిజెపి ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకుల దృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 10, ప్రభాతవార్త:** రామగుండంలో ఈ నెల 12న తారీఖున ప్రధాన మంత్రి నరేంద్ర మోది మూతపడిని ఎరువుల కర్మాగారాన్ని పున:ప్రారంబిస్తున్న సందర్భాన్ని పురష్కరించుకుని గురువారం నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు రైతులతో ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ అసెంబ్లి ఆధ్వర్యంలో అసెంబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డ నేతృత్వంలో రైతులతో కూడి పార్టీ నాయకులు కేంద్రానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సుధీర్ బండారి, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్త, రాఘవేందర్‌నాయక్, మొగుడంపల్లి, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల అధ్యక్షులు వీరారెడ్డి, ఎక్‌నాథ్‌రావు పాటిల్, బోగాడివన్న, దళిత నాయకులు అశోక్, బసవరాజ్ స్వామి, బండి వెంకట్, వేణు కడిగే, సోమ అనీల్, సురేష్ పూరి, దినేష్ యాదవ్, చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఉప్పల శ్రీకాంత్, మాణిక్, పూల సంతోష్, రేజింతల్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో వైద్య శిబిరం



మైనార్టీ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ గురుకులంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురుకులంలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు టీడీ టీకాలు వేశారు. ఆరోగ్యం కోసం విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ సీతారామరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెఎస్ జమీల్, మొగుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సీతారామరాజు, సిహెచ్ఓ సత్యవతి, స్టాఫ్ నర్స్ సోలోమన్ రాజు, వార్డెన్ సమ్యుద్దీన్, స్కూల్ కో-ఆర్డినేటర్ రహీం పాషా, ధర్మేందర్, హెల్త్ సూపర్‌వైజరన బెండి నాగరాజు, హెల్త్ అసిస్టెంట్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధి హామి పనులను గుర్తిస్తున్న ఉపాధి అధికారుల దృశ్యం

## దామర్‌గిద్దలో ఉపాధి పనుల గుర్తింపు

**నాగల్‌గిద్ద, నవంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని దామర్‌గిద్ద గ్రామంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామి పథకంలో చేపట్టే పనులను అధికారులు గురువారం గుర్తించారు. గ్రామానికి ఉపాధి హామి ఏపిఓ మురళిక్రిష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్‌లు చేరుకుని గ్రామస్థులతో గ్రామంలో చేపట్టే పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధి ఏపిఓ మురళి క్రిష్ణ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే పనులను గుర్తించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామంలో ఉపాధి హామిలో పనులపు ప్రారంభిస్తామన్నారు. ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని మురళిక్రిష్ణ సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పండరినాథ్‌రావు పాటిల్ తదితరులు ఉన్నారు.

## బసవేశ్వరుడిని అడుగుజాడల్లో పయనించాలి

### -భాల్కి పీఠాధిపతి శ్రీ బసవలింగ పట్టదేవం

**నాగల్‌గిద్ద, నవంబరు 10, ప్రభాతవార్త:** విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని భాల్కి పీఠాధిపతి శ్రీ బసవలింగ పట్టదేవరు సూచించారు. గురువారం మండల పరిధిలోని గుడూర్ గ్రామంలో విశ్వగురువు బసవేశ్వర విగ్రహా ప్రతిష్టాపన వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాల్కి పీఠాధిపతి శ్రీ బసవలింగ పట్టదేవం భక్తులకు ప్రవచనాలు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునిత ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌సాగర్, మల్‌శెట్టి పాటిల్, శరణప్ప, బిరేదార్ సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



ఖలీల్‌పూర్ విద్యార్థులకు టీడీ టీకాలు వేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యం పధిలంగా ఉంటుందని మండలంలోని మిర్జాపూర్ (బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ శామల పేర్కొన్నారు. గురువారం ఆస్పత్రి పరిధిలోని ఖలీల్‌పూర్ గ్రామంలోని పాఠశాలలో టీడీ టీకాలు, విలేజ్ హెల్త్, శానిటేసన్ కార్యక్రమాలను మిర్జాపూర్(బి) పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పిహెచ్‌ఎన్ శామల మాట్లాడుతూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు టీడీ కాలు వేశారు. 10 సంవత్సరాలు నిండి 16 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి విద్యార్థి విధిగా టీకాలు వేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బి దీపిక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అభాగ్యునికి వైస్ చైర్మన్ ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అనీల్‌కుమార్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబరు 10, ప్రభాతవార్త:** కట్టుకున్న భార్య మృతి చెందడంతో అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్న అభాగ్యునికి మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నివసం ఉంటున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీతారామయ్య ధర్మపత్ని సావిత్రి ఇటీవల గుండెపోటుతో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. భార్య మృతితో సీతారామయ్య అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అనిల్‌కుమార్ రెడ్డి గురువారం సీతారామయ్య ఇంటికి చేరుకుని ధైర్యం చెబుతూ తన వంతుగా 5వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, పార్టీ నాయకులు ఉన్నారు.

## మునిపల్లి ఇంఛార్జ్ ఎంపిడివోగా వెంకటేశం బాధ్యతలు

**సంగారెడ్డి, నవంబర్ 10, ప్రభాతవార్త:** గురువారం నాడు మునిపల్లి మండల ఇంఛార్జ్ ఎంపిడివోగా జి వెంకటేశం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈయన రాయికోడ్ మండల ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే సిబ్బందితో సమావేవం ఏర్పాటు చేసి గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న క్రీడామైదనాలు, ప్రకృతివనాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. హరితహారం, ఉపాధిహామి, నర్సరీల పెంపకం, పారిశుధ్యం తదితర విషయాలపై ప్రధాన చోరవ తీసుకుంటానని ఆయన అన్నారు. ఇజిఎస్ ఎపివో యాదగిరి, సూపరింటెంట్ రామలింగం పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ అధ్యక్షునిగా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**గుమ్మడిదల, నవంబర్ 10, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ గుమ్మడిదల అధ్యక్షునిగా మూడోసారి పి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎస్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

### అత్యుత్తమ వృద్ధిని నమోదు చేసిన కేఎస్బీ

సెప్టెంబర్‌లో ముగిసిన త్రైమాసికంలో కేఎస్బీ లిమిటెడ్ అత్యుత్తమ వృద్ధిని నమోదు చేసిందని సంస్థ ప్రకటించింది. ఈ త్రైమాసికం లో రూ. 4,313 మిలియన్ల అమ్మకాలు జరిగాయని, ఈ విలువ గత సంవత్సరం కంటే 17 శాతం పెరిగిందని సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది త్రైమాసికాల్లో అమ్మకాల విలువ రూ. 12.974 మిలియన్లు. ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే దాదాపు 23 శాతం పెరిగింది. త్రైమాసికానికి 13 ఆర్వోఎస్‌ను సంస్థ సాధించింది.